క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

అబ్దుల్లాపూర్‌మెట్: బాటసింగారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని బాటసింగారం ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు బాటసింగారం, మజీద్‌పూర్, పీర్లగూడెం, సింగరేణికాలనీ, జాఫర్‌గూడ, బ్రిలియంట్ కాలేజీ, పండ్లమార్కెట్, కొత్తగూడెంతో పాటు గృహ, వ్యవసాయ, ఇండస్ట్రియల్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ విద్యారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

బీసీ నాయకులను ఎదగనివ్వడంలేదు

బీజేపీకి సింగిల్‌విండో డైరెక్టర్ జగన్‌గౌడ్ రాజీనామా


జగన్‌గౌడ్

మాడ్గుల: మండలంలోని అందుగుల సింగిల్ విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్ బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి గురువారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా జగన్‌గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీజేపీలో బీసీ నాయకుల ఎదుగుదలకు స్థానం లేదని, పార్టీలో అగ్రవర్ణ నాయకుల పెత్తనం కారణంగా బీసీ నాయకులు, కార్యకర్తలు ఇమడలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ శ్రేయస్సు కోసం కష్టపడి పనిచేసినప్పటికి పార్టీలో తమకు భవిష్యత్ లేదని.. అందుకే పార్టీకి రాజీనామా చేశానని పేర్కొన్నారు. తన రాజీనామా విషయంలో ఎవరి ప్రమేయం లేదని తాను వ్యక్తిగత కారణాలతోనే రాజీనామాకు పూనుకున్నానని చెప్పారు. తన రాజీనామపత్రాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు పంపించానని జగన్‌గౌడ్ తెలిపారు. తన రాజకీయ ఎదుగుదలకు సహకరించిన జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి, బీజేపీ జిల్లా నాయకులు వెంకటేశ్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

బీజేవైఎం ఉపాధ్యక్షుడు కూడా...

మాడ్గుల మండల బీజెవైఎం ఉపాధ్యక్షులు ఎం.ప్రవీణ్‌కుమార్ కూడా గురువారం పార్టీ ప్రాథమిక స భ్యత్వానికి మరియు బీజెవైఎం ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని జిల్లా అధ్యక్షుడికి పంపించినట్లు ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

బొక్కల కంపెనీని పరిశీలించిన ఏసీపీ

యాచారం: ఇబ్రహీంపట్నం ఏసీపీ ఉమామహేశ్వర్‌రావు గురువారం కొత్తపల్లి గ్రామంలోని బొక్కల కంపెనీని పరిశీలించారు. కొత్తపల్లి, తక్కళ్లపల్లి సర్పంచ్‌లు ఎండీ.హబీబుద్దీన్, కంబాలపల్లి ఉదయశ్రీ, ఎంపీటీసీ సభ్యురాలు సుమతమ్మ, ఉప సర్పంచ్ జగన్, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు చిక్కుడు గుండాలు, గ్రామస్తులతో కలిసి బొక్కల కంపెనీలో తిరిగారు. కంపెనీ నుంచి దుర్వాసన వస్తున్న విషయం గ్రహించారు. ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తానని అన్నారు.

మార్కెట్ కమిటీ బడ్జెట్ రూ.163.52లక్షలు


సమావేశంలో చైర్మన్ చంద్రయ్య, సభ్యులు

ఇబ్రహీంపట్నం: 2023–24 ఆర్థిక సంవత్సరానికిగాను ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీకి సంబంధించి రూ.163.52 లక్షల బడ్జెట్‌ను సభ్యులు ఆమోదించారు. ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ సమావేశం గురువారం చైర్మన్ చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ.. రైతులకు మేలు జరిగేవిధంగా పనులు చేపట్టాలన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్రవంతి, మార్కెట్‌కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన రామచంద్రయ్య ఇటీవల మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను గురువారం మండల బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు ఎగిరిశెట్టి సత్యం పరామర్శించి మృతుని భార్య జంగమ్మకు రూ.15 వేలు ఆర్థికసాయం అందించారు.ఉపసర్పంచ్ వెంకటయ్య, స్థానికులు అర్జున్‌రావ్, నరేశ్, పర్వతాలు, జగన్, రాము పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు..

మాడ్గుల: మండలంలోని ఫిరోజ్‌నగర్‌లో అనారోగ్యంతో మృతిచెందిన నర్సమ్మ కుటుంబ సభ్యులకు గురువారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు తరపున రూ.3వేల ఆర్థిక సహాయం అందజేశారు. ట్రస్ట్ సభ్యులు మహేశ్, జంగయ్య, మల్లయ్య, వెంకటేశ్, నర్సింహ పాల్గొన్నారు.

పాఠశాలలకు బెంచీల బహూకరణ

కడ్తాల్: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలలకు మణెమ్మ–జంగయ్యగుప్తా జ్ఞాపకార్థం వారి కుమారుడు సత్యనారాయణగుప్తా రూ.15 వేల విలువగల 4బెంచీలను గురువారం అందజేశారు. ఉపాధ్యాయులు రేణుక, జయంతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్‌అలీ ఉన్నారు.

రేషన్ అందక పరేషాన్

- పీఓఎస్ మెషీన్లలో తరచూ సాంకేతిక లోపాలు
- వృద్ధుల వేలిముద్రలు, ఐరిష్ నమోదులో అవస్థలు
- గంటల తరబడి వేచిఉండాల్సిన దుస్థితి



రేషన్ దుకాణం ఎదుట క్యూ

మంచాల: గ్రామీణ ప్రాంతాల్లోని రేషన్ దుకాణాల్లో మెషీన్లలో సాంకేతిక లోపంతో రేషన్ సరుకులు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతినెల ఒకటో తేదీ నుంచి సిగ్నల్స్ అందక రోజూ గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. మంచాల మండలంలో 26 రేషన్ దుకాణాలు ఉన్నాయి. వాటికి సంబంధించి 11,852 కార్డులు ఉన్నాయి. ప్రతినెల 6,51,635 కిలోల బియ్యం సరఫరా అవుతున్నాయి. సాంకేతిక లోపంతో చాలామందికి సరుకులు అందక అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా వయస్సు పైబడిన వారిలో కొంతమందికి పీఓఎస్ మెషీన్లలో వేలిముద్రలు పడటం లేదు. మరి కొంతమందికి ఐరిష్(కంటి పాపలు) కూడా రావడం లేదు. మరికొంతమందికి రెండూ రావడం లేదు. దీంతో వారికి రేషన్ సరుకులు అందటం లేదు. మండలంలోని ప్రతి గ్రామంలో ఇలా వివిధ సమస్యలతో రేషన్ అందనివారు ప్రతినెలా పది నుంచి పదిహేను మంది ఉంటారు. అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రేషన్ అందేలా చేయాలని బాధితులు కోరుతున్నారు.

తరుచూ లోపాలు..

పీఓఎస్ మేషీన్లో తరుచూ సిగ్నల్స్ అందకపోవడంతో ప్రజలు గంటల తరబడి వేచిఉండాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. దీనికి తోడు వృద్ధుల వేలిముద్రలు పడటం లేదు. ఐరిష్ కూడా పడటం లేదు. దీంతో ఒంటిరిగా ఉండే వృద్ధులు రేషన్ అందక పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. వెంటనే మెషీన్లలో లోపాలను సరిచేయడంతో పాటు సమస్య పరిష్కరిస్తామన్నారు.

వేలిముద్రలు పడటంలేదు



నేను నిరుపేద వృద్ధురాలిని. నాకు ఏదిక్కూ లేదు. నాలుగు నెలలుగా వేలిమద్రలు, కంటి పాపలు పని చేయడం లేదని బియ్యం ఇవ్వడం లేదు. రేషన్ బియ్యంతోనే నెలమొత్తం కడుపు నింపుకుంటాను. నాకు రేషన్ సరుకులు అందించాలి.

– చీర జంగమ్మ, మంచాల

లోపాలను సరిచేయాలి



గ్రామాల్లో రేషన్ సరుకులు అందించడంలో నెలకొన్న సాంకేతిక లోపాలను సరిచేయాలి. అందరికి రేషన్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా సిగ్నల్స్ సమస్యలను పరిష్కరించాలి. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలి.

– ఆశ్వల బాలరాజ్, మంచాల

సమస్య పరిష్కరిస్తాం

రేషన్ అందించే క్రమంలో పీఓఎస్ మెషీన్లకు సిగ్నల్స్ అందటంలేదంటూ పలుమార్లు మాకు ఫిర్యాదులు అందాయి. సమస్యలున్న గ్రామాల్లో రేషన్ సరుకులు అందనివారికి అందించే విధంగా కృషి చేస్తాం. సాంకేతిక లోపాలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. వీలైనంత త్వరగా సమస్య పరిష్కారానికి కృషిచేస్తాం. ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించి అందరికీ న్యాయం చేస్తాం.

– అనిత, తహసీల్దార్, మంచాల

కొనసాగుతున్న కంటివెలుగు

యాచారం: కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్తపల్లి ఎంపీటీసీ సభ్యురాలు సమతమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని తక్కళ్లపల్లి గ్రామంలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. తక్కళ్లపల్లి గ్రామంలోని ప్రజలంతా కంటి వెలుగు కేంద్రానికి వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తక్కళ్లపల్లి సర్పంచ్ సంతోష, వైద్యులు శోభారాణి, ప్రియాంక, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

లింగరావుపల్లి, వెల్జాల్‌లో..

తలకొండపల్లి: మండల పరిధిలోని లింగరావుపల్లి, వెల్జాల్‌లో గురువారం నిర్వహించిన కంటి వెలుగు శిబిరంలో 225 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్లు కల్పన, శ్వేత, సైదమ్మ, కల్పన, రామకృష్ణ, మల్లికార్జున్, హెచ్ఎ మల్లయ్య, రామచంద్రయ్య, శివకుమార్, రవికుమార్, మాధవి, స్వాతి, నాగమల్లీశ్వరి ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా మాణిక్‌రెడ్డిని గెలిపించండి


ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న రాములు

యూటీఎఫ్ నేతల ప్రచారం

ఆమనగల్లు: మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూటీఎఫ్ అభ్యర్థి పాపన్నగారి మాణిక్‌రెడ్డిని గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాములు కోరారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ఆకుతోటపల్లి ఉన్నత పాఠశాలలో గురువారం మాణిక్‌రెడ్డికి మద్దతుగా యూటీఎఫ్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.. యూటీఎఫ్ అభ్యర్థి పాపన్నగారి మాణిక్‌రెడ్డి ప్రభుత్వ విద్యారంగ సమస్యల సాధనపట్ల, ఉపాధ్యాయుల సంక్షేమం పట్ల అవగాహన ఉన్న వ్యక్తి అని అన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూటీఎఫ్ అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు అనిల్, సాంబయ్య, జిల్లా కోశాధికారి జగన్నాథ్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రాములయ్య, మండల యూటీఎఫ్ అధ్యక్షుడు పబ్బతి ఆంజనేయులు, నాయకులు శ్రీనివాసులు, రామచందర్, వెంకటస్వామి పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

తలకొండపల్లి: మండల పరిధిలోని చెన్నారం సమీపంలో వెలిసిన మల్లప్పగుట్ట మల్లికార్జునస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం రాత్రి స ర్పంచ్ స్వప్న ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలను చెన్నారం నుంచి ఊరేగింపుగా గుట్ట పై భాగం వరకు తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఆల య అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ పాండయ్య, ప్రధా న కార్యదర్శి మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ నివాస్‌రెడ్డి, సర్పంచ్ స్వప్న, భాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్‌నాయక్ పాల్గొన్నారు.


తలకొండపల్లి: వేడుకలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తదితరులు

లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో..

మండల పరిధిలోని వెల్జాల్ వేదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్‌యాదవ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం, వైఎస్సార్‌టీపీ కల్వకుర్తి ఇన్‌చార్జి అర్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశు, ఎంపీపీ నిర్మల, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు.

త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయంలో..

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం రాంనుంతల గ్రామ పరిధిలోని అయ్యసాగరంలో శ్రీ త్రిపురాంతకేశ్వరస్వామి దేవాలయంలో గురువారం మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాల సందర్భంగా దేవాలయాన్ని శోభాయమానంగా అలంకరించారు. బ్రహ్మోత్సవాలలో దేవాలయ కమిటీ సభ్యులు నర్సిరెడ్డి, మల్లప్ప, గోవింద్‌యాదవ్, యాదగిరిరెడ్డి, వైద్యనాద్, జయంత్‌రెడ్డి, వీరాచారి, పంచాక్షరి, రమేశ్, భూషణ్, రాంనుంతల సర్పంచ్ సోన శ్రీనునాయక్, కోనాపూర్ ఎంపీటీసీ సరిత పంతునాయక్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు: నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరంలా మారిందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామ పరిధిలోని గౌరారం గ్రామానికి చెందిన ఈశ్వరమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద రూ.లక్ష మంజూరయ్యాయి. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ నివాసంలో గురువారం ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సంబంధిత చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నారాయణ, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ భవనానికి నిధులు మంజూరు..

కడ్తాల్: మండల కేంద్రంలో నిర్మించదలచిన వీరశైవ లింగాయత్ లింగబలిజ సమాజ సంక్షేమ భవనానికి నిధులు మంజూరు చేయాలని ఆ సంఘం నాయకులు గురువారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్.. భవన నిర్మాణానికి తక్షణమే రూ.10 లక్షలు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. నిధులు మంజూరు చేసినందుకు సంఘం నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, లింగబలిజ సమాజం అధ్యక్షులు నేతి ఈశ్వరప్ప, నాయకులు సర్వేశ్వర్, మల్లప్ప, శరణబసప్ప, డాక్టర్ రమేశ్‌అయ్యగార్, మల్లేశ్, సంతోష్ తదితరులు ఉన్నారు.


ఆమనగల్లు: సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఎమ్మెల్యే పరామర్శ..

కడ్తాల్: మండల కేంద్రానికి చెందిన కోశిక మల్లయ్య అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ గురువారం మల్లయ్య మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు అండగా ఉంటామన్నారు. అజిలాపూర్ సర్పంచ్ లక్ష్మమ్మ, ఉప సర్పంచ్ రామకృష్ణ, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్ అలీ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వెంకటయ్య, రాఘవేందర్ తదితరులు పరామర్శించినవారిలో ఉన్నారు.

దండుమైలారం అభివృద్ధికి రూ.59కోట్లు


మహిళా రైతులతో ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

బీఆర్ఎస్ యువనేత ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: ప్రగతి నివేదన పాదయాత్రలో భాగంగా 28వ రోజు గురువారం దండుమైలారం గ్రామంలో మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి పర్యటించారు. గ్రామంలోని ప్రతి గడప గడపకు వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నాయకత్వంలో దండుమైలారంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.59 కోట్లు ఖర్చుపెట్టినట్లు ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ఇబ్రహీంపట్నం నుంచి దండుమైలారం గ్రామానికి రూ.35 కోట్లతో డబుల్ రోడ్డుతో పాటు కల్వర్టుల నిర్మాణాలకు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అక్కడినుంచి నెర్రపల్లికి ప్రశాంత్‌రెడ్డి పాదయాత్ర కొనసాగింది. దారి మధ్యలో రైతులను పలకరించారు. ఎంపీపీ కృపేశ్, సర్పంచ్ మల్లీశ్వరి, సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బుగ్గరాములు, భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

పోస్టాఫీస్ బీమా పథకాలపై అవగాహన

మంచాల: పోస్టాఫీసుల్లో అందిస్తున్న బీమా పథకాలతో బంగారు భవిష్యత్ ఉంటుందని హైదరాబాద్ సౌత్‌ఈస్ట్ పోస్టల్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ శర్మ అన్నారు. గురువారం మంచాల మండల కేంద్రంలో తపాల శాఖ ఆధ్వర్యంలో పోస్టల్ శాఖ ద్వారా అందిస్తున్న బీమా పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోస్టల్ పథకాలపై ఈనెల 20 నుంచి 24వ తేది వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. మీ ప్రాంతాల్లోని పోస్టాఫీసులను సంప్రదించి మరిన్న వివరాలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ అధికారులు రాజ్‌మైల్, ప్రవీణ్ కుమార్, విజయ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, సంపత్, కృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ కోఆప్షన్ సభ్యులు ఆశ్వల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పరమేశ్వరి

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా యంజాల పరమేశ్వరి నియమితులయ్యారు. ఈ మేరకు పీసీసీ ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా గురువారం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ ప్రజలందరూ కాంగ్రెస్ వైపు మొగ్గ చూపే విధంగా పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జయమ్మ, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఎంకే.కలీం, నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలే కాంగ్రెస్‌కు బలం


మంచాల: తాళ్లపల్లిగూడలో సమావేశమైన కాంగ్రెస్ నాయకులు

మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం: కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పలువురు బీఆర్ఎస్ నాయకులు మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ ఉప్పరిగూడకు చెందిన బోసుపల్లి వీరేశ్‌కుమార్, రాయపోల్ గ్రామానికి చెందిన మంఖాల దాసు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యకర్తలే పార్టీకి బలం అని.. పార్టీలో చేరినవారికి సముచిత స్థానం కల్పిస్తామని రంగారెడ్డి హామీ ఇచ్చారు.

బలమైన శక్తిగా మారుస్తాం..

మంచాల: గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని బలమైన శక్తిగా తయారుచేస్తామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మునికుంట్ల సంతోష్‌గౌడ్ అన్నారు. గురువారం మంచాల మండల పరిధిలోని తాళ్లపల్లిగూడ గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కమిటీల ఎన్నిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడే పార్టీ కాంగ్రెస్ అన్నారు. ఈ సందర్భంగా తాళ్లపల్లిగూడలో బూత్ కమిటీలను వేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీ సభ్యుల ఫోరం అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు జయానందం, నాయకులు హన్మంత్‌రెడ్డి, ప్రేమాకర్‌రెడ్డి, గణేష్ యాదవ్, ఐలయ్య, సురేష్, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం..

కడ్తాల్: పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆపార్టీ బ్లాక్ అధ్యక్షుడు బీక్యానాయక్, మండల అధ్యక్షుడు నర్సింహ అన్నారు. 'హాత్ సే హాత్' జోడోయాత్ర కార్యక్రమం గురువారం మండల పరిధిలోని న్యామతాపూర్, నాగిరెడ్డిగూడ గ్రామాల్లో కొనసాగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గడపగడపకు వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను కరపత్రాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, సర్పంచ్‌లు శంకర్, పాండునాయక్, సేవ్యాబావోజీ, మాజీ సర్పంచ్ విఠలయ్యగౌడ్, స్థానిక నాయకులు ఉన్నారు.

కులవృత్తుల అభివృద్ధికి బీజేపీ కృషి


కడ్తాల్: ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి

కడ్తాల్: కులవృత్తుల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలని కేంద్ర కెబినెట్ మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆచారి మాట్లాడుతూ.. ఇటీవల భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కెబినెట్ మంత్రి మండలి సమావేశంలో దేశంలో గల వివిధ కులవృత్తుల అభివృద్ధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను, కులవృత్తి సంఘాలను మండల స్థాయిలోనే కాకుండా గ్రామీణ స్థాయిల్లో కూడా బలోపేతం చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ నిర్ణయాన్ని హర్షిస్తూ ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మాన్యనాయక్, నియోజకవర్గ కన్వీనర్ శేఖర్‌రెడ్డి, కిసాన్‌మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, సాయిలాల్, యాదగిరి, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అధికారంలోకి రావడం ఖాయం..

యాచారం: తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్‌రెడ్డి అన్నారు. ప్రజాగోస–బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ గురువారం మంతన్‌గౌరెల్లి గ్రామంలో జరిగింది. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ ఆధ్వర్యంలో జరిగి సమావేశానికి గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు బీజేపీలో చేరారు. బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కోకన్వీనర్ నారాయణ యాదవ్, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ యాదగిరిరెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోగికార్ రమేష్, నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

అబ్దుల్లాపూర్‌మెట్: బాటసింగారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని బాటసింగారం ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు బాటసింగారం, మజీద్‌పూర్, పీర్లగూడెం, సింగరేణికాలనీ, జాఫర్‌గూడ, బ్రిలియంట్ కాలేజీ, పండ్లమార్కెట్, కొత్తగూడెంతో పాటు గృహ, వ్యవసాయ, ఇండస్ట్రియల్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ విద్యారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

బీసీ నాయకులను ఎదగనివ్వడంలేదు

బీజేపీకి సింగిల్‌విండో డైరెక్టర్ జగన్‌గౌడ్ రాజీనామా


జగన్‌గౌడ్

మాడ్గుల: మండలంలోని అందుగుల సింగిల్ విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్ బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి గురువారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా జగన్‌గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీజేపీలో బీసీ నాయకుల ఎదుగుదలకు స్థానం లేదని, పార్టీలో అగ్రవర్ణ నాయకుల పెత్తనం కారణంగా బీసీ నాయకులు, కార్యకర్తలు ఇమడలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ శ్రేయస్సు కోసం కష్టపడి పనిచేసినప్పటికి పార్టీలో తమకు భవిష్యత్ లేదని.. అందుకే పార్టీకి రాజీనామా చేశానని పేర్కొన్నారు. తన రాజీనామా విషయంలో ఎవరి ప్రమేయం లేదని తాను వ్యక్తిగత కారణాలతోనే రాజీనామాకు పూనుకున్నానని చెప్పారు. తన రాజీనామపత్రాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు పంపించానని జగన్‌గౌడ్ తెలిపారు. తన రాజకీయ ఎదుగుదలకు సహకరించిన జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి, బీజేపీ జిల్లా నాయకులు వెంకటేశ్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

బీజేవైఎం ఉపాధ్యక్షుడు కూడా...
మాడ్గుల మండల బీజేవైఎం ఉపాధ్యక్షులు ఎం.ప్రవీణ్‌కుమార్ కూడా గురువారం పార్టీ ప్రాథమిక స భ్యత్వానికి మరియు బీజేవైఎం ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని జిల్లా అధ్యక్షుడికి పంపించినట్లు ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

బొక్కల కంపెనీని పరిశీలించిన ఏసీపీ

యాచారం: ఇబ్రహీంపట్నం ఏసీపీ ఉమామహేశ్వర్‌రావు గురువారం కొత్తపల్లి గ్రామంలోని బొక్కల కంపెనీని పరిశీలించారు. కొత్తపల్లి, తక్కళ్లపల్లి సర్పంచ్‌లు ఎండీ.హబీబుద్దీన్, కంబాలపల్లి ఉదయశ్రీ, ఎంపీటీసీ సభ్యురాలు సుమతమ్మ, ఉప సర్పంచ్ జగన్, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు చిక్కుడు గుండాలు, గ్రామస్తులతో కలిసి బొక్కల కంపెనీలో తిరిగారు. కంపెనీ నుంచి దుర్వాసన వస్తున్న విషయం గ్రహించారు. ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తానని అన్నారు.

మార్కెట్ కమిటీ బడ్జెట్ రూ.163.52లక్షలు


సమావేశంలో చైర్మన్ చంద్రయ్య, సభ్యులు

ఇబ్రహీంపట్నం: 2023–24 ఆర్థిక సంవత్సరానికిగాను ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీకి సంబంధించి రూ.163.52 లక్షల బడ్జెట్‌ను సభ్యులు ఆమోదించారు. ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ సమావేశం గురువారం చైర్మన్ చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ.. రైతులకు మేలు జరిగేవిధంగా పనులు చేపట్టాలన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్రవంతి, మార్కెట్‌కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన రామచంద్రయ్య ఇటీవల మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను గురువారం మండల బీఆర్‌ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు ఎగిరిశెట్టి సత్యం పరామర్శించి మృతుని భార్య జంగమ్మకు రూ.15 వేలు ఆర్థికసాయం అందించారు.ఉపసర్పంచ్ వెంకటయ్య, స్థానికులు అర్జున్‌రావ్, నరేశ్, పర్వతాలు, జగన్, రాము పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు..
మాడ్గుల: మండలంలోని ఫిరోజ్‌నగర్‌లో అనారోగ్యంతో మృతిచెందిన నర్సమ్మ కుటుంబ సభ్యులకు గురువారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు తరఫున రూ.3వేల ఆర్థిక సహాయం అందజేశారు. ట్రస్ట్ సభ్యులు మహేశ్, జంగయ్య, మల్లయ్య, వెంకటేశ్, నర్సింహ పాల్గొన్నారు.

పాఠశాలలకు బెంచీల బహూకరణ

కడ్తాల్: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలలకు మణెమ్మ–జంగయ్యగుప్తా జ్ఞాపకార్థం వారి కుమారుడు సత్యనారాయణగుప్తా రూ.15 వేల విలువగల 4బెంచీలను గురువారం అందజేశారు. ఉపాధ్యాయులు రేణుక, జయంతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్‌అలీ ఉన్నారు.

రేషన్ అందక పరేషాన్

- పీఓఎస్ మెషీన్లలో తరచూ సాంకేతిక లోపాలు
- వృద్ధుల వేలిముద్రలు, ఐరిష్ నమోదులో అవస్థలు
- గంటల తరబడి వేచిఉండాల్సిన దుస్థితి


రేషన్ దుకాణం ఎదుట క్యూ

మంచాల: గ్రామీణ ప్రాంతాల్లోని రేషన్ దుకాణాల్లో మెషీన్లలో సాంకేతిక లోపంతో రేషన్ సరుకులు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతినెల ఒకటో తేదీ నుంచి సిగ్నల్స్ అందక రోజూ గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. మంచాల మండలంలో 26 రేషన్ దుకాణాలు ఉన్నాయి. వాటికి సంబంధించి 11,852 కార్డులు ఉన్నాయి. ప్రతినెల 6,51,635 కిలోల బియ్యం సరఫరా అవుతున్నాయి. సాంకేతిక లోపంతో చాలామందికి సరుకులు అందక అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా వయస్సు పైబడిన వారిలో కొంతమందికి పీఓఎస్ మెషీన్లలో వేలిముద్రలు పడటం లేదు. మరి కొంతమందికి ఐరిష్(కంటి పాపలు) కూడా రావడం లేదు. మరికొంతమందికి రెండూ రావడం లేదు. దీంతో వారికి రేషన్ సరుకులు అందటం లేదు. మండలంలోని ప్రతి గ్రామంలో ఇలా వివిధ సమస్యలతో రేషన్ అందనివారు ప్రతినెలా పది నుంచి పదిహేను మంది ఉంటారు. అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రేషన్ అందేలా చేయాలని బాధితులు కోరుతున్నారు.

తరచూ లోపాలు..
పీఓఎస్ మేషీన్లో తరుచూ సిగ్నల్స్ అందకపోవడంతో ప్రజలు గంటల తరబడి వేచిఉండాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. దీనికి తోడు వృద్ధుల వేలిముద్రలు పడటం లేదు. ఐరిష్ కూడా పడటం లేదు. దీంతో ఒంటిరిగా ఉండే వృద్ధులు రేషన్ అందక పస్తులుండాల్సిన పరిస్థితి నొలకొని ఉంది. వెంటనే మెషీన్లలో లోపాలను సరిచేయడంతో పాటు సమస్య పరిష్కరిస్తామన్నారు.

వేలిముద్రలు పడటంలేదు



నేను నిరుపేద వృద్ధురాలిని. నాకు ఏదిక్కూ లేదు. నాలుగు నెలలుగా వేలిముద్రలు, కంటి పాపలు పనిచేయడం లేదని బియ్యం ఇవ్వడం లేదు. రేషన్ బియ్యంతోనే నెలమొత్తం కడుపు నింపుకుంటాను. నాకు రేషన్ సరుకులు అందించాలి.

– చీర జంగమ్మ, మంచాల

లోపాలను సరిచేయాలి



గ్రామాల్లో రేషన్ సరుకులు అందించడంలో నెలకొన్న సాంకేతిక లోపాలను సరిచేయాలి. అందరికి రేషన్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా సిగ్నల్స్ సమస్యలను పరిష్కరించాలి. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలి.

– ఆశ్వల బాలరాజ్, మంచాల

సమస్య పరిష్కరిస్తాం

రేషన్ అందించే క్రమంలో పీఓఎస్ మెషీన్లకు సిగ్నల్స్ అందటంలేదంటూ పలుమార్లు మాకు ఫిర్యాదులు అందాయి. సమస్యలున్న గ్రామాల్లో రేషన్ సరుకులు అందనివారికి అందించే విధంగా కృషి చేస్తాం. సాంకేతిక లోపాలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. వీలైనంత త్వరగా సమస్య పరిష్కారానికి కృషిచేస్తాం. ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించి అందరికీ న్యాయం చేస్తాం.

– అనిత, తహసీల్దార్, మంచాల

కొనసాగుతున్న కంటివెలుగు

యాచారం: కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్తపల్లి ఎంపీటీసీ సభ్యురాలు సమతమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని తక్కళ్లపల్లి గ్రామంలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. తక్కళ్లపల్లి గ్రామంలోని ప్రజలంతా కంటి వెలుగు కేంద్రానికి వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తక్కళ్లపల్లి సర్పంచ్ సంతోష, వైద్యులు శోభారాణి, ప్రియాంక, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

లింగరావుపల్లి, వెల్జాల్‌లో..
తలకొండపల్లి: మండల పరిధిలోని లింగరావుపల్లి, వెల్జాల్‌లో గురువారం నిర్వహించిన కంటి వెలుగు శిబిరంలో 225 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్లు కల్పన, శ్వేత, సైదమ్మ, కల్పన, రామకృష్ణ, మల్లికార్జున్, హెచ్ఎ మల్లయ్య, రామచంద్రయ్య, శివకుమార్, రవికుమార్, మాధవి, స్వాతి, నాగమల్లీశ్వరి ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా మాణిక్‌రెడ్డిని గెలిపించండి


ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న రాములు

యూటీఎఫ్ నేతల ప్రచారం

ఆమనగల్లు: మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూటీఎఫ్ అభ్యర్థి పాపన్నగారి మాణిక్‌రెడ్డిని గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాములు కోరారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ఆకుతోటపల్లి ఉన్నత పాఠశాలలో గురువారం మాణిక్‌రెడ్డికి మద్దతుగా యూటీఎఫ్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ.. యూటీఎఫ్ అభ్యర్థి పాపన్నగారి మాణిక్‌రెడ్డి ప్రభుత్వ విద్యారంగ సమస్యల సాధనపట్ల, ఉపాధ్యాయుల సంక్షేమం పట్ల అవగాహన ఉన్న వ్యక్తి అని అన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూటీఎఫ్ అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు అనిల్, సాంబయ్య, జిల్లా కోశాధికారి జగన్నాథ్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రాములయ్య, మండల యూటీఎఫ్ అధ్యక్షుడు పబ్బతి ఆంజనేయులు, నాయకులు శ్రీనివాసులు, రామచందర్, వెంకటస్వామి పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

తలకొండపల్లి: మండల పరిధిలోని చెన్నారం సమీపంలో వెలిసిన మల్లప్పగుట్ట మల్లికార్జునస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం రాత్రి స ర్పంచ్ స్వప్న ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలను చెన్నారం నుంచి ఊరేగింపుగా గుట్ట పై భాగం వరకు తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఆల య అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ పాండయ్య, ప్రధా న కార్యదర్శి మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ నివాస్‌రెడ్డి, సర్పంచ్ స్వప్న, భాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్‌నాయక్ పాల్గొన్నారు.


తలకొండపల్లి: వేడుకలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తదితరులు

లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో..
మండల పరిధిలోని వెల్జాల్ వేదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్‌యాదవ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం, వైఎస్సార్‌టీపీ కల్వకుర్తి ఇన్‌చార్జి అర్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశ, ఎంపీపీ నిర్మల, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు.

త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయంలో..
ఆమనగల్లు: ఆమనగల్లు మండలం రాంనుంతల గ్రామ పరిధిలోని అయ్యసాగరంలో శ్రీ త్రిపురాంతకేశ్వరస్వామి దేవాలయంలో గురువారం మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాల సందర్భంగా దేవాలయాన్ని శోభాయమానంగా అలంకరించారు. బ్రహ్మోత్సవాలలో దేవాలయ కమిటీ సభ్యులు నర్సిరెడ్డి, మల్లప్ప, గోవింద్‌యాదవ్, యాదగిరిరెడ్డి, వైద్యనాద్, జయంత్‌రెడ్డి, వీరాచారి, పంచాక్షరి, రమేశ్, భూషణ్, రాంనుంతల సర్పంచ్ సోన శ్రీనునాయక్, కోనాపూర్ ఎంపీటీసీ సరిత పంతునాయక్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరం

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు: నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ వరంలా మారిందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామ పరిధిలోని గౌరారం గ్రామానికి చెందిన ఈశ్వరమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద రూ.లక్ష మంజూరయ్యాయి. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ నివాసంలో గురువారం ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సంబంధిత చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నారాయణ, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ భవనానికి నిధులు మంజూరు..
కడ్తాల్: మండల కేంద్రంలో నిర్మించదలచిన వీరశైవ లింగాయత్ లింగబలిజ సమాజ సంక్షేమ భవనానికి నిధులు మంజూరు చేయాలని ఆ సంఘం నాయకులు గురువారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్.. భవన నిర్మాణానికి తక్షణమే రూ.10 లక్షలు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. నిధులు మంజూరు చేసినందుకు సంఘం నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, లింగబలిజ సమాజం అధ్యక్షులు నేతి ఈశ్వరప్ప, నాయకులు సర్వేశ్వర్, మల్లప్ప, శరణుబసప్ప, డాక్టర్ రమేశ్‌అయ్యగార్, మల్లేశ్, సంతోష్ తదితరులు ఉన్నారు.


ఆమనగల్లు: సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఎమ్మెల్యే పరామర్శ..
కడ్తాల్: మండల కేంద్రానికి చెందిన కోశిక మల్లయ్య అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ గురువారం మల్లయ్య మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు అండగా ఉంటామన్నారు. అజిలాపూర్ సర్పంచ్ లక్ష్మమ్మ, ఉప సర్పంచ్ రామకృష్ణ, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయక్ అలీ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వెంకటయ్య, రాఘవేందర్ తదితరులు పరామర్శించినవారిలో ఉన్నారు.

దండుమైలారం అభివృద్ధికి రూ.59కోట్లు


మహిళా రైతులతో ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

బీఆర్ఎస్ యువనేత ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: ప్రగతి నివేదన పాదయాత్రలో భాగంగా 26వ రోజు గురువారం దండుమైలారం గ్రామంలో మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి పర్యటించారు. గ్రామంలోని ప్రతి గడప గడపకు వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నాయకత్వంలో దండుమైలారంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.59 కోట్లు ఖర్చుపెట్టినట్లు ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ఇబ్రహీంపట్నం నుంచి దండుమైలారం గ్రామానికి రూ.35 కోట్లతో డబుల్ రోడ్డుతో పాటు కల్వర్టుల నిర్మాణాలకు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. అక్కడినుంచి నెర్రపల్లికి ప్రశాంత్‌రెడ్డి పాదయాత్ర కొనసాగింది. దారి మధ్యలో రైతులను పలకరించారు. ఎంపీపీ కృపేశ్, సర్పంచ్ మల్లీశ్వరి, సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బుగ్గరాములు, భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

పోస్టాఫీస్ బీమా పథకాలపై అవగాహన

మంచాల: పోస్టాఫీసుల్లో అందిస్తున్న బీమా పథకాలతో బంగారు భవిష్యత్ ఉంటుందని హైదరాబాద్ సౌత్‌ఈస్ట్ పోస్టల్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ శర్మ అన్నారు. గురువారం మంచాల మండల కేంద్రంలో తపాల శాఖ ఆధ్వర్యంలో పోస్టల్ శాఖ ద్వారా అందిస్తున్న బీమా పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోస్టల్ పథకాలపై ఈనెల 20 నుంచి 24వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. మీ ప్రాంతాల్లోని పోస్టాఫీసులను సంప్రదించి మరిన్న వివరాలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ అధికారులు రాజ్‌మైల్, ప్రవీణ్‌కుమార్, విజయ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, సంపత్, కృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ కోఆప్షన్ సభ్యులు ఆశ్వల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పరమేశ్వరి

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా యంజాల పరమేశ్వరి నియమితులయ్యారు. ఈ మేరకు పీసీసీ ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా గురువారం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ ప్రజలందరూ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపే విధంగా పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జయమ్మ, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఎంకే.కలీం, నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలే కాంగ్రెస్‌కు బలం


మంచాల: తాళ్లపల్లిగూడలో సమావేశమైన కాంగ్రెస్ నాయకులు

మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం: కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పలువురు బీఆర్ఎస్ నాయకులు మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ ఉప్పరిగూడకు చెందిన బోసుపల్లి వీరేశ‌కుమార్, రాయపోల్ గ్రామానికి చెందిన మంఖాల దాసు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యకర్తలే పార్టీకి బలం అని.. పార్టీలో చేరినవారికి సముచిత స్థానం కల్పిస్తామని రంగారెడ్డి హామీ ఇచ్చారు.

బలమైన శక్తిగా మారుస్తాం..
మంచాల: గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని బలమైన శక్తిగా తయారుచేస్తామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మునికుంట్ల సంతోష్‌గౌడ్ అన్నారు. గురువారం మంచాల మండల పరిధిలోని తాళ్లపల్లిగూడ గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కమిటీల ఎన్నిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడే పార్టీ కాంగ్రెస్ అన్నారు. ఈ సందర్భంగా తాళ్లపల్లిగూడలో బూత్ కమిటీలను వేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీ సభ్యుల ఫోరం అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు జయానందం, నాయకులు హన్మంత్‌రెడ్డి, ప్రేమాకర్‌రెడ్డి, గణేష్ యాదవ్, ఐలయ్య, సురేష్, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం..
కడ్తాల్: పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆపార్టీ బ్లాక్ అధ్యక్షుడు బీక్యానాయక్, మండల అధ్యక్షుడు నర్సింహ అన్నారు. 'హాత్ సే హాత్' జోడోయాత్ర కార్యక్రమం గురువారం మండల పరిధిలోని న్యామతాపూర్, నాగిరెడ్డిగూడ గ్రామాల్లో కొనసాగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గడపగడపకు వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను కరపత్రాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, సర్పంచ్‌లు శంకర్, పాండునాయక్, సేవ్యాబావోజీ, మాజీ సర్పంచ్ విఠలయ్యగౌడ్, స్థానిక నాయకులు ఉన్నారు.

కులవృత్తుల అభివృద్ధికి బీజేపీ కృషి


కడ్తాల్: ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి

కడ్తాల్: కులవృత్తుల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలని కేంద్ర కెబినెట్ మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆచారి మాట్లాడుతూ.. ఇటీవల భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కెబినెట్ మంత్రి మండలి సమావేశంలో దేశంలో గల వివిధ కులవృత్తుల అభివృద్ధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను, కులవృత్తి సంఘాలను మండల స్థాయిలోనే కాకుండా గ్రామీణ స్థాయిల్లో కూడా బలోపేతం చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ నిర్ణయాన్ని హర్షిస్తూ ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మాన్యనాయక్, నియోజకవర్గ కన్వీనర్ శేఖర్‌రెడ్డి, కిసాన్‌మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, సాయిలాల్, యాదగిరి, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అధికారంలోకి రావడం ఖాయం..
యాచారం: తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్‌రెడ్డి అన్నారు. ప్రజాగోస–బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ గురువారం మంతన్‌గౌరెల్లి గ్రామంలో జరిగింది. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ ఆధ్వర్యంలో జరిగి సమావేశానికి గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు బీజేపీలో చేరారు. బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కోకన్వీనర్ నారాయణ యాదవ్, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ యాదగిరిరెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోగికార్ రమేష్, నాయకులు పాల్గొన్నారు.